నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
24 జనవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా



# ఆదరించి అక్కున చేర్చుకున్న
# పల్నాడు ప్రజలు



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

జిల్లా రాజకీయ మార్పులు తారస్థాయికి చేరుకున్నాయి. గత కొద్దిరోజులుగా నరసరావుపేట ఎంపీ విషయంలో ఏర్పడిన అనిచ్ఛితికి నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు తెరదించారు. ఒక్కసారిగా రాజీనామా బాంబు పేల్చారు. మూడు రోజుల క్రితమే వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు వస్తున్న వార్తలను ఖండించిన ఎంపి మూడు రోజుల తర్వాత తన రాజీనామాను తానే ప్రకటించారు. దీంతో వైసిపిలో ఒక కుదుపు ఏర్పడింది. మంచి వ్యక్తిగా సౌమ్యుడుగా, అభివృద్ధికి చిరునామాగా ఉన్న శ్రీకృష్ణదేవరాయలు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఎంపీ పదవికి రాజీనామా చేయడం పట్ల పల్నాడు వాసుల్లో విస్మయం వ్యక్తం అవుతుంది. ఎక్కడుంది లోపం.. పార్టీ అధిష్టానం లోనా.. స్వయంకృపారాధమా అనే అంశాలపై తర్జనభర్జన జరుగుతోంది. ఒక పల్నాడు జిల్లాలోనే కాకుండా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు రాజీనామా అంశం వైసిపి పార్టీ వర్గాల్లో కూడా ఆందోళన రేకెత్తిస్తోంది. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, ఒక్క చిలకలూరిపేట నే మార్చిన పార్టీ అధిష్టానం, మిగిలిన ఆరు ఆరు నియోజకవర్గాల్లో ఓసి అభ్యర్థులను కొనసాగిస్తోంది. మార్చిన చిలకలూరిపేట నియోజకవర్గంలో కూడా ఓసి అభ్యర్థినే బరిలోకి దించటంతో మిగిలిన ఎక్కడ కూడా బీసీ లేకుండా పోయారు. దీంతో పార్టీలో భిన్నమైన సంకేతాలు వెలుగోడతాయి అన్న కారణంగా పార్టీ అధిష్టానం నరసరావుపేట పార్లమెంటు స్థానానికి బీసీ అభ్యర్థులని పెట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ ఎంపీ అయిన కృష్ణ శ్రీకృష్ణదేవరాయల్ని గుంటూరు పార్లమెంట్ కి వెళ్లాలని సూచించినట్లుగా సమాచారం. అయితే ఆయన అందుకు నిరాకరించారు. తాను నరసరావుపేట నుంచి పోటీ చేస్తానని, అవసరమైతే పోటీ చేయనని తేల్చి చెప్పారు. అయినప్పటికీ వైసిపి మిగతా 3వ పేజీలో

- ఎంపీగా అత్యధిక మెజారిటీతో ఆనాడు గెలిపించారు
- గడిచిన నాలుగున్నారెళ్లలో నిత్యం అందుబాటులో ఉంటూ, అండగా నిలబడ్డాను
- పల్నాడుని అభివృద్ధికి కేరాఫ్ గా మార్చాలని పరితపించా
- నా సీటు విషయంలో గత కొద్ది రోజులుగా అనిశ్చితి నెలకొంది.
- నాయకుల్లో, కేడర్‌లో గందరగోళ వాతావరణం వచ్చింది
- వీటన్నిటికే తెర దించుతూ.. వైఎస్సార్సీపీకి, నా ఎంపీ సభ్యత్వానికి నేను రాజీనామా చేస్తున్నాను
- సంక్షేమ ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం నిలిచింది
- మీడియాతో ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు



## వైఎస్సార్ ఆసరా నిధుల విడుదల

- పల్నాడు జిల్లాలో 2,97,127 మంది లబ్దిదారులు
- రూ.231. 69 కోట్ల నగదు జమ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా పథకం నిధుల్ని ఏపీ సీఎం జగన్ మంగళవారం విడుదల చేశారు. 2019 ఏప్రిల్ 11 తేదీ నాటికి రాష్ట్రంలో 78,94,169 మంది పొదుపు మహిళల పేరిట బ్యాంకుల్లో రూ. 25,570.80 కోట్లు అప్పు ఉండగా అందులో ఇప్పటికే మూడు విడతల్లో రూ. 19,175.97 కోట్లు ప్రభుత్వం ఆయా మహిళలకు చెల్లించింది. మిగిలిన రూ. 6,394.83 కోట్ల మొత్తాన్ని 78 లక్షల మంది ఖాతాల్లో నాలుగో విడతగా విడుదల చేశారు.

**పల్నాడు జిల్లాలో...**

పల్నాడు జిల్లాకు సంబంధించి 2,97,127 మంది లబ్దిదారులకు 231కోట్ల 69 లక్షల రూపాయలు వై.యస్.ఆర్ ఆసరా నగదు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ తెలిపారు. సీఎం క్యాంప్ మిగతా 3వ పేజీలో



# గురజాల గల్లీకొస్తే...
# అభివృద్ధి చూపిస్తా..



**మాచవరం, మేజర్ న్యూస్**

ఎక్కడో విజయవాడలో కూర్చుని స్టేట్‌మెంట్లు ఇవ్వడం కాదు.. అభివృద్ధి అంటే ఏమిటో గురజాల గల్లీకొస్తే చూపిస్తానని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మంగళ వారం నియోజకవర్గంలోని మాచవరం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి విడుదల చేసిన ఆసరా నిధుల గురించి వివరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ఉద్వేగ భరితంగా ప్రసంగించారు. కొందరు మిగతా 3వ పేజీలో

**షర్మిల చాలెంజ్‌కు స్పందించిన ఎమ్మెల్యే కాసు**

- వైఎస్ జగన్ నేతృత్వంలో అభివృద్ధి
- అన్నీ వర్గాలకు సమన్యాయం చేసిన సిఎం
- ఎక్కడో కూర్చుని స్టేట్ మెంట్లు ఇవ్వటం కాదు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నేత
- మాట ప్రకారం డ్వాక్రా రుణాల తీర్చిన వైనం

## న్యాయమూర్తి గా మహతి బాధ్యతలు స్వీకరణ



వినుకొండ, మేజర్‌న్యూస్
స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు నూతనంగా మహిళా న్యాయమూర్తి గా మహతి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇదివరలో న్యాయమూర్తి యు రామ్మోహన్ ప్రమోషన్ పై బదిలీ అవ్వగా నరసరావుపేట న్యాయమూర్తిగారైనటువంటి ప్రవళిక ఇప్పటివరకు ఇన్చార్జిగా వ్యవహరించి ఉన్నారు నూతన న్యాయమూర్తి పదవి బాధ్యతల స్వీకరణ సందర్భంగా వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి అధ్యక్షతన నూతన న్యాయమూర్తి కి స్థానిక కోర్టు బిల్డింగ్ నందు పరిచయ వేదిక ఏర్పాటు చేయడం జరిగినది ఇందులో బార్ అసోసియేషన్ కార్యవర్గము వైస్ ప్రెసిడెంట్ సీతా రామాంజనేయులు సభ్యులైనటువంటి సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు కోర్టు సిబ్బంది పలువురు పాల్గొనడం జరిగినది.

## మంత్రి అంబటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
అంబటి తీరు ఆది నుంచి వెటకారం ,పదవి కాలం అంతంలో మమకారం ప్రదర్శించినా నమ్మే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. అంబటి ఏం.ఎల్. ఏ అయిన తొలిరోజుల నుంచే ప్రజలు"నొచ్చుకొనే మాటలు ,నేడు చొచ్చుకు పోవాలి "అన్నా కుదిరే పరిస్థితి లేదు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్ని చీప్ ట్రిక్స్ ప్రదర్శించినా నమ్మే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరని దివ్వెల అన్నారు. ఇదే ప్రజలు కొందరు తిరుమల దేవస్థానం దర్శనం లెటర్ కోసం అంబటి రాంబాబు వద్దకు వెళితే కొంతమందిని చాలా వెటకారంగా, వ్యంగంగా పదిమందిలో అవమానపరిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రజలను ప్రేమించటం, ఆదరించటం ఆది నుంచి ఉండాలే కానీ, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్ని జిమ్మిక్కులు చేసినా అంబటి రాంబాబు ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మే స్థితిలో లేరని దివ్వెల శ్రీనివాసరావు దుయ్యబట్టారు.

## వృద్ధులకు నూతన వస్త్రముల పంపిణీ



వినుకొండ, మేజర్‌న్యూస్
విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో ఉన్నటువంటి గుమ్మడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నూతన వస్త్రములతో పాటు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంఘం చేపడు తున్నటువంటి సేవా కార్యక్రమాలను వివరించారు. నారాయణరావు, అవ్వారు కోటే శ్వర రావు, సిహెచ్ రఘు లు మాట్లాడుతూ గుమ్మడి వృద్ధాశ్రమం నిర్వాహ కులు గుమ్మడి వెంకటశ్వరావు దంపతులు నిరుపేద, అనాథ, వృద్ధులకు చేస్తున్న టువంటి సేవను కొనియాడుతూ అభినంది ంచారు. ఎల్లప్పుడూ మా సహాయ, సహకారాలు ఉంటాయని తెలియజే శారు. కార్యక్రమంలో వై .వి. సుబ్బయ్య శర్మ, రాము, ఎన్ నాగేంద్రుడు, ఎ. రామలింగేశ్వర రావు, శేషయ్య, ఎం.వి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ విజయాన్ని కాంక్షిస్తూ కడప అమీన్ పీర్ దర్గా లో పూజలు



వినుకొండ, మేజర్‌న్యూస్
మరికొద్ది రోజుల్లో రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సాధించి మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని , అదేవిధంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, విను కొండ మాజీ శాసనసభ్యులు జీవి ఆంజ నేయులు అఖండమైన మెజారిటీతో ఎమ్మెల్యే గా గెలిచి రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన కడప అమీన్ పీర్ దర్గాలో రాష్ట్రంలో తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు జరిపించి ప్రసాదాన్ని జీవి ఆంజనేయులు కు అందించిన వినుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఎస్.కె. జానీ వారి కుటుంబ సభ్యులు.

# 125 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరిక



వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణంలోని 2,12,16,29,30 వార్డుల్లో సంజయ్ గాంధీ నగర్, హనుమాన్ నగర్, నవాజ్ కుంట, మాస్టిన్ కాలనీ, అంబేద్కర్ నగర్ కు చెందిన 125 కుటుంబాలు అధికార వైసీపీని వీడి టిడిపిలో చేరారు. పట్టణంలోని ప్రధాన రహదారులు ముళ్ళ మూరు బస్టాండ్, నరసరావుపేట రోడ్డు, చెక్పోస్ట్ సెంటర్, శివయ్య స్థూపం సెంటర్తో పాటు ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి కొత్తపేటలోని టిడిపి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మరియు రాష్ట్ర మైనార్టీ సెల్ టిడిపి అద్యక్షులు మౌలానా సుస్తాక్ అహ్మద్ సమక్షంలో సంజయ్ గాంధీ నగర్ ముప్పయ్య వార్డు వైసిపి కన్వీనర్ బత్తుల శ్రీను, తిరుమలయ్య, మాస్టిన్ కాలనీ బాజీ, వెంకటేష్, బత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 125 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి కే,దుర్గారావు,బి.దుర్గారావు ,దుర్గ కోటేశ్వ రరావు ,శ్రీకాంత,అనిల్,చాంద్,నాగూర్ బాష,దు ర్గారావు.బండ రవి ఇంకా పలు కుటుంబాలు టిడిపిలో చేరగా పచ్చ కండువాలు కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. జీవి ఆంజనేయులు మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ అరాచక జగన్ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడి బ్రతుకు పోరాటానికి అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు అనేక అసత్య వాగ్దానాలు చేసిన జగన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలను దగా చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ పోకడ, వినుకొండలో వైసిపి నేత అరాచక వ్యవహార శైలి పై అసంతృప్తి చెంది వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. జనరంచక పాలనకు చంద్రబాబు రాష్ట్రానికి శరణ్యమని ప్రజలు భావించి వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెప్పి సాగనంపెందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రం పురోగమన దిశగా ముందుకు సాగాలంటే భావితరాలు పది కాలాలపాటు చల్లగా ఉండాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబును రాష్ట్ర ప్రజలు గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన- టిడిపి సంయుక్త ప్రభుత్వం వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. వైసీపీ నుండి టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పోకడ చూస్తే భవిష్యత్తు శూన్యంగా కనిపిస్తుందని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాల్సిన పాలకులు ప్రశ్నించిన వారిపై దాడులు, తప్పుడు కేసులు , దౌర్జన్యాలు చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారని అన్నారు. వినుకొండలో జీవి ఆంజనేయులు ని ఎమ్మెల్యే, మంత్రిని చేసేందుకు, సీఎం చంద్రబాబు ని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. టిడిపి నాయకులు కార్యక్రమంలో సౌదాగర్ జాని బాష, కౌన్సిలర్ గంధం కోటేశ్వరరావు, సుబ్బారావు, పట్టణ కార్యదర్శి పువ్వాడ కృష్ణ, చికెన్ బాబు, కారుపల్లి శ్రీను, పులగం శ్రీను, పి.వి.సురేష్ బాబు , లగడపాటి శ్రీను, గంగినేని రాఘవ,రియలెస్టేట్ జాని.తూమా టి కాసి.31 వార్డ్ పార్టీ ప్రెసిడెంట్ రామా రావు,దావీదు, మోత మర్రు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎల్.విల ఎంపికకు అవకాశం




వినుకొండ, మేజర్‌న్యూస్
మండల న్యాయ సేవాధికార సంస్థ వినుకొండ పారా లీగల్ వాలంటీర్ల ఎంపిక మండల న్యాయ సేవాధికార సంస్థ వినుకొండతో పారా లీగల్ వాలంటీర్లుగా వ్యవహరించడానికి కింది విభాగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి .పారా లీగల్ వాలంటీర్లు సామాన్య ప్రజలకు మరియు న్యాయ సేవల సంస్థలకు మధ్య అంతరాన్ని పూడ్చేందుకు మధ్య వర్తులుగా వ్యవహరించే వారధి వంటి వారు న్యాయ సేవాధికార సంస్థలు పి ఎల్ వీ ల చట్టాలు , న్యాయవ్యవస్థ పై శిక్షణ ద్వారా అవగాహన కల్పిస్తారు మరియు పార్టీల మధ్య ఉన్న సాధారణ వివాదాలను మూలం వద్దనే పరిష్కరించుకోవడానికి న్యాయ సాహధికార సంస్థ ఏడిఆర్ కేంద్రాలకు వెళ్లే వారి ఇబ్బందులను సమయాన్ని ఆదా చేసేందుకు కూడా శిక్షణ ఇస్తారు పారా లీగల్ వాలంటీర్లు పి ఎల్ వీ లు సహాయంతో మూలం వద్ద పరిష్కరించాలని వివాదం అయితే వారు అటువంటి పార్టీలను ఏడిఆర్ కేంద్రాలకు తీసుకురావచ్చు అక్కడ సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు సహాయంతో దానిని మధ్యవర్తిత్వానికి సూచించవచ్చు తద్వారా సమస్య యొక్క స్వభావాన్ని బట్టి చట్టపరమైన సహాయం న్యాయస్థానంలో తీర్పు అందించబడుతుంది పి ఎల్ వీ ల్లుగా వారి సేవకు ఎటువంటి ఆదాయం ఆశించరాదు అర్హత పారా లీగల్ వాలంటీర్ల పి ఎల్ వీ ల ఎంపిక కోసం మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులై ఉండాలి సంపూర్ణ గ్రహణ శక్తితో మంచి ఆరోగ్యం కలిగి ఉండాలి సమాజంలో నిరుపేదలకు సహాయం చేసే మనసును కలిగి ఉండాలి మరియు సమాజంలోని అట్టడుగు మరియు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శ్రద్ధ వహించాలి పారా లీగల్ వాలంటీర్లను ఎంపిక చేయగల సమూహం ఉపాధ్యాయులు విశ్రాంత ఉపాధ్యాయులతో సహా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు సీనియర్ సిటిజన్స్ ఎం ఎస్ డబ్ల్యు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు వైద్యులు, విద్యార్థులు లా విద్యార్థులు ఎంపిక ప్రక్రియ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు ఏర్పాటు చేసిన కమిటీ వ్యక్తిగత ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ప్రక్రియ జరుగుతుంది వచ్చిన దరఖాస్తుల సంఖ్యను బట్టి షార్ట్ లిస్టు నిర్వహించబడుతుంది అర్హులైన అభ్యర్థులు తమ తమ పూర్తి వివరాలు మెయిల్ ఐడి ఫోన్ నెంబర్ తో కలిగిన బయోడేటా ఇటీవల దిగిన ఫోటోగ్రఫీ మెట్రిక్ లెసన్ కాపీని కుల ధ్రువీకరణ పత్రం కాపీని మండల న్యాయ సేవాధికార సంస్థ వినుకొండ కార్యాలయంలో పోస్ట్ ద్వారా వ్యక్తి ద్వారా ఫైలింగ్ బాక్స్ ద్వారా అందజేసిన దరఖాస్తులు స్వీకరించబడతాయి దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 6- 2- 2024 నిర్ణయించారు కావున అర్హులైన అభ్యర్థులు అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు కోరారు.

# కన్నా కార్యాలయంలో "లోకేష్" జన్మదిన వేడుకలు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణం, రఘురామ్ నగర్ లో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ క్యాంప్ ఆఫీస్ ప్రజా వేదిక నందు తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యెల్లి నెడి రామ స్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, పట్టణపార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాస రావు, బుడగల సుబ్బారావు, జిల్లా అధికార ప్రతినిధులు ఆళ్ల సాంబయ్య, కంబాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కింటి అజయ్, సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మక్కపాటి రామచంద్ర, నాయకులు గోగినేని కోటేశ్వరావు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి జొరిగే శ్రీనివాసరావు, సయ్యద్ రాంబో బుడే, షేక్ ఆదం సాహెబ్, బండారు నాగరాజు, తుమ్మల ఏడుకొండలు, సయ్యద్ షేర్ అలీ, నంద కబ్బయ్య, నల్లూరి కిరణ్, ముసిని బాబు, అంకాల నారా యణ, ఆకుల హనుమంతరావు, చిలక శ్యామ్, దేవతి శివప్రసాద్, చిలక నరేష్, బొజ్జ కాంతారావు, షేక్ నాగుల్ మీరా, నోముల ప్రకాష్, పోతుల అనిల్, చింతాల రాంబాబు, బత్తుల సుధాకర్, షేక్ గౌస్, సయ్యద్ బాషు, జింక లోకేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆసరా నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పల్నాడు జిల్లా నుంచి నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ది దారులతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో విడుదల అయిన నిధులలో భాగంగా అచికలకూరిపేట నియోజికవర్గంలో 44635 మందిలబ్దిదారులకు 36.57 కోట్ల రూపాయలు , గురజాల నియోజికవర్గంలో 39703 మంది లబ్దిదారులకు 25.20 కోట్ల రూపాయలు, మాచెర్ల నియోజికవర్గానికి సంబంధించి 47367 మంది లబ్దిదారులకు 40.50 కోట్ల రూపాయలు,నరసరావుపేట నియోజికవర్గానికి సంబంధించి 37190 మంది లబ్దిదారులకు 29.87 కోట్ల రూపాయలు, పెదకూరాపాడు నియోజికవర్గానికి సంబంధించి 40340 మంది లబ్ది దారులకు 31.16 కోట్ల రూపాయలు, సతేనపల్లి నియోజిక వర్గానికి సంబంధించి 44458 మంది లబ్ది దారులకు 37.87 కోట్ల రూపాయలు మరియు వినుకొండ నియోజికవర్గానికి సంబంధించి 43434 మంది లబ్దిదారులకు వెరసి 30296 స్వయం సహాయక గ్రూపులలోని 297127 మంది లబ్ది దారులకు 231.69 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమ అనంతరం భారీ చెక్కును లబ్ది దారులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనూషా, వివిధ సంఘ సభ్యులు తదితరులు పాల్గొనారు.చ

# గురజాల గల్లీ కొస్తే.. అభివృద్ధి చూపిస్తా

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు దేశం కార్యకర్తలనే చేర్చుకుని వైసిపి నేతలు చేరినట్లుగా బల్డప్ ఇచ్చుకుంటున్నారన్నారు. అదే విధంగా అభివృద్ధి అంటే ఏమిటో తెలియని వారు కూడా అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారన్నారు.గుంటూరు , విజయవాడలో కూర్చుని అభివృద్ధి గురించి మాట్లాడుతున్న వారికి కూడా ఎమ్మెల్యే చాలెంజ్ విసిరారు. ఈసందర్భంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిల చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే కాసు ఖండాంచారు. అభివృద్ధి చూడాలనుకుంటే గురజాల గల్లీకి వచ్చినా చూపిస్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట నిలబెట్టుకునే నాయకుడి అన్నారు. నీవు ఎక్కడ మీటింగ్ పెట్టినా వచ్చి గురజాల అభివృద్ధిని అభివృద్ధిని వివరిస్తానన్నారు. పల్నాడు ప్రాంతం అభివృద్ధి చెందింది అంటే ముఖ్యమంత్రి సహాయ సహకారాలేనని వ్యాఖ్యానించారు. సాగు తాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు వరికెపూడిశెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. గురజాల ప్రజలకు ఆరోగ్య ప్రదాయనిగా చెప్పుకుంటున్న మెడికల్ కళాశాల ఏర్పాటు జరిగిందన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు చేసిన ముఖ్యమంత్రిని అభివృద్ధి చేయలేదనటం షర్మిల మూర్కత్వంగా భావిస్తున్నామన్నారు. ర్ట్నంలో ఏ నియోజకవర్గంలోనైనా ఇదే విధంగా అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఏదో విమర్శించాలని విమర్శిస్తున్న పిసిసి అధ్యక్షురాలు అన్నీ తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. అభివృద్ధి విషయంలో సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.అన్నీ వర్గాల ప్రజలకు మంచి జరిగిందన్నారు. జగన్మోహరెడ్డి చేస్తున్న సందర్భంలో ఇచ్చిన హామీలను అన్నింటిని తుచా తప్పకుండా చేశారన్నారు. డ్వాక్రా మహిళలకు రుణ మాఫీకి సంబంధించి వడ్డీని చెలించారన్నారు.ఈ సందర్భంగా మండలంలో విలేజ్ హెల్తు క్లినిక్‌లను ప్రారంభించారు. పాలనా వ్యవస్థలనే గ్రామానికే కాకుండా ఇంటి ముంగిటకు తీసుకున్న విజన్ ఉన్న నేతల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సాధారణ సర్వసభ్య సమావేశం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మాచర్ల మండల పరిషత్ అధ్యక్షురాలు బూడిద మంగమ్మ అధ్యక్షతన పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరు గురించి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమీక్ష,మండల పరిషత్ బడ్జెట్ పై సమీక్ష,త్రాగునీరు, వైద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణాలు పై సమీక్ష మండలంలో చెప్పటనున్న పనుల సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మాచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజినిదేవి, ఎం.ఈ.ఓ నాగయ్య ఈవోపీఆర్డి కోటేశ్వరరావు ,జెడ్పీటీసీ మల్లుస్వామి,పల్నాడు జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ కుర్రి సాయిమర్కొండ రెడ్డి, ఉప ఎం.పి.పి సుజాత కోటిరెడ్డి, బూడిద శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శిలు, వైస్ ఎం.పి.పి, సర్పంచులు, ఎం.పి.టి.సిలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మిరప వంగడం పంటను పరిశీలించిన లాం ఫౌండేషన్





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** నూతన ఎల్.సి.ఏ-643 మిరప పంటపై లామ్ ఫౌండేషన్ క్షేత్ర సందర్శన నిర్వహించింది. దాచేపల్లి మండలం, ముత్యాలంపాడు గ్రామంలో రైతు కొమ్మిరెడ్డి వెంకటరెడ్డి నూతన ఎల్.సి.ఏ-643 మిరప వంగడం 12 ఎకరాలలో సాగుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి డాక్టర్ టి జానకిరామ్, పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎల్ నారంనాయుడు, జోనల్ రీసెర్చ్ హెడ్ డాక్టర్ కె. ధనుంజయరావు, డాక్టర్ వైయస్సార్ హెచ్.యు పాల్గొన్నారు. మిరప పంటను పరిశీలించిన ఉపకులపతి జానకిరామ్ మాట్లాడుతూ ఈ రకం మిరప వంగడం చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులను ఇస్తుంది అన్నారు. ఈ వంగాడాన్ని అభివృద్ధి చేసిన శాస్త్రవేత్తల బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం ఆయన రైతులకు మిరప పంటలో తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ వైరస్ తెగుళ్ళ యాజమాన్యంపై కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం పరిశోధనా సంచాలకులు నారం నాయుడు మాట్లాడుతూ నూతనంగా కనిపెట్టిన మిరప రకం యొక్క లక్షణాలు వివరించారు. అలాగే నూతన విత్తనాన్ని వచ్చే సంవత్సరంలో అందుబాటు తెస్తామని ప్రకటించారు. .ఈ కార్యక్రమంలో. మాజీ జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో సుమారుగా 20 వేల హెక్టార్లలో మిరప సాగు చేయడం జరుగుతుందనీ . మిరప పంట రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు మిరప టెస్టింగ్ లాబరేటరీనీ దాచేపల్లి లో ఏర్పాటు చేయాలని తెలియజేశారు. లబ్ ఏర్పాటు చేయడం వలన పల్నాడు ప్రాంతం లోని రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దీనికి ఉపకులపతి జానకిరామ్ సానుకూలంగా స్పందిస్తూ ఈ ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామనీ, ప్రభుత్వ నిర్ణయం అనంతరం తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక ఉద్యాన వన శాఖ అధికారి మోహన్ మాట్లాడుతూ దాచేపల్లి మండలంలో ఎక్కువగా సూటి రకం మిరప సాగు చేయడం జరుగుతుంది కావున ఈ ఎల్ సి ఏ 643 వెరైటీ ను ఎక్కువగా సరఫరా చేయాలని కోరా రు. మిరప పంట క్షేత్ర ప్రదర్శన ను చుట్టూ ప్రక్కల రైతులతో పాటు , పరిసర ప్రాంతాలలో నీ రైతులు, ఇతర గ్రామాల రైతులు పాల్గొని పంట నాణ్యతను, దిగుబడి, పంట ఎదుగుదల వంటి పలు అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలంపాడు సర్పంచ్, ఎం వెంకటాచారి, ఎంపీటీసీ, వెంకట నాగయ్య, ఏడిఏ, శ్రీకృష్ణదేవరాయలు, వ్యవసాయ అధికారి, పాపకుమారి, ఆర్‌బికె సిబ్బంది, ఉద్యాన పరిశోధనా స్థానం, లాంఫామ్ శాస్త్రవేత్తలు డా కే గిరిధర్, డా సి వెంకటరమణ, డా ఏ రజిని,టి విజయలక్ష్మి, డా ఆర్ నాగలక్ష్మి, , డా జే ఫణి కుమార్, డా ఏ రాధికా రమ్య పాల్గొన్నారు.

## నల్లపాటి ప్రమీలాదేవికి ఘన నివాళులు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జొన్నలగడ్డ గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాతృమూర్తి స్వర్గీయ ప్రమీలా దేవి ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చిలకలూరి పేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరావు, నర్సరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి షేక్ జిలాని, మాజీ ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ పులివి రామి రెడ్డి, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల మాజీ చైర్మన్ గోనుగుంట కోటేశ్వరావు, వైసీపీ సీనియర్ నాయకులు గజ్జెల బ్రమ్మారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ హనీఫ్ , ఆత్మీయులు, కార్యకర్తలు,నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి నివాళులు అర్పించారు.



# ఆదరించి అక్కున చేర్చుకున్న పల్నాడు ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

అధిష్టానం బీసీ అభ్యర్థులకు ఇవ్వటానికి ముందు చూపింది. గత 15 రోజులుగా కొనసాగుతున్న అనిచ్చితి చివరకు శ్రీకృష్ణదేవరాయలు రాజీనామాకు దారితీసింది. ఇదిలా ఉండగా, రెండు మూడు రోజుల్లో శ్రీకృష్ణదేవరాయలు తన కార్యచరణ వెల్లడించే అవకాశం ఉంది. ఆయన వెంట అనేక మంది నేతలు కూడా పయనమయ్యారు. త్వరలోనే టీడీపీ తీర్థం పూచుకొని ఉన్నట్టుగా సమాచారం వినబడుస్తున్నా.. ఆయన మాత్రం గుంటూరు నుంచి టిడిపి తరఫున పోటీ చేస్తానని టిడిపి నేతలకు చెప్పినట్లుగా సమాచారం. టిడిపి అధినేత చంద్రబాబు మాత్రం నరసరావుపేట నుంచే పార్లమెంటుకు పోటీ చేయమన్నట్లుగా సమాచారం అందుతోంది. ఏది ఏమైనా అభివృద్ధి దాచుకునుగా పేరు పడ్డ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు వైసిపి నివేదటం పార్టీకి నష్టమని చెప్పవచ్చు. పైకి నష్టం లేదని వైసిపి నేతలు బుకాయిస్తున్నా.. లోపల మాత్రం మంచి వ్యక్తిని పార్టీ వదులుకోవటం బాధ అనిపిస్తుందటంలో సందేహం లేదు.

**వైసిపి పార్టీ, ఎంపీ పదవికి రాజీనామా : ఎంపీ కృష్ణదేవరాయలు**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, తన ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు లావు శ్రీ కృష్ణదేవరాయలు వెల్లడించారు. పల్నాడు ప్రజలు ఎంతో ఆధరాభిమానాలతో ఆశీర్వదించి ఎంపీగా లక్ష 55వేల ఓట్ల మెజారిటీతో అపూర్వ విజయాన్ని అందించారని, ఈ నాలుగున్నారేళ్లుగా అదే అభిమానాన్ని పంచారని వారికి నా కృతజ్ఞతలని ఎంపీ తన భావొద్వేగాన్ని మీడియా ముఖంగా వ్యక్తం చేశారు. అందరు ఎంపీల మాదిరిగా వ్యాపారాలు చేసుకుంటూ, అందుబాటులో లేకుండా ఉండుట కాకుండా.. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. పల్నాడుని అభివృద్ధికి కేరాఫ్ గా మార్చాలని పరితపించాను.. ఈరోజు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించానన్నారు. ఆనాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకంతో కల్పించిన ఎంపీ స్థానానికి, ప్రజలు నమ్మి గెలిపించి ఇచ్చిన అధికారాన్ని ఒమ్ము చేయకుండా తాను ఇచ్చిన ఎన్నికల ఎంపీ మ్యాని ఫెస్టో ప్రకారం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించానని లావు శ్రీ కృష్ణ దేవరాయలు స్పష్టం చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా కేవలం శంకుస్థాపనలకే పరిమితమైన.. పల్నాటి ప్రజల 7దశాబ్దాల కల వరికెపూడిసెల ప్రాజెక్టుకు అటవీ అనుమతులను సాధించి.. నిర్మాణంలో పురోగతిని సాధించమని అన్నారు. మెరుగైన వైద్యం కోసం అల్లాడుతున్న పల్నాడు ప్రజానీకానికి.. సూపర్ స్పెషాలిటీ సేవలు అందేలా, మెడికల్ విద్య అందేలా ఈరోజు మెడికల్ కాలేజీని మంజూరు చేయించుకుని, పిడుగురాళ్ల లో నిర్మాణం చేసుకుంటున్నామని అన్నారు. కొత్తగా రెండు కేంద్రియ విద్యాలయాలు,, మాచర్ల, రొంపిచర్లలో మంజూరు చేయించుకున్నట్లు చెప్పారు.దాదాపు రూ.3000 కోట్లతో జాతీయ రహదారులు సాధించానని, ఈరోజు 30 నిమిషాల్లోనే ప్రజలు హైవే పైకి చేరుకునేలా పల్నాడులో రహదారులు వచ్చాయన్నారు. కొన్ని రహదారులు నిర్మాణం పూర్తవుతుండగా, మరికొన్ని టెండర్లు పూర్తయ్యాయన్నారు. వ్యవసాయాదారి తమైన పల్నాడు లో రైతులకు మేలు జరిగేలా.. ఇండో - ఇజ్రాయేల్ ప్రాజెక్టు సాధించానని.. శంకుస్థాపన లు కూడా చేసుకున్నట్లు చెప్పారు. జేఎన్ టీ యూ నర్సరావుపేట కళాశాలకు శాశ్వత భవంతిని నిర్మించుకుని కళాశాలకి కొత్త కళ తీసుకొచ్చామని అన్నారు.గ్రామాల్లో పొలాలకు, డొంకలకు వెళ్లే మార్గాలను తన సొంత నిధులతో బాగుచేయించినట్లు పేర్కొన్నారు.సంస్థల వద్ద నిధులు మంజూరు చేయించి,, గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు నిర్మించినట్లు చెప్పుకొచ్చారు. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించి తన పదవికి సార్తకం చేసుకున్నట్లు చెప్పారు. గత కొన్ని రోజులుగా నా సీటు విషయంలో అనిశ్చితి నెలకొందని, అటు నాయకులు, ప్రజలు, క్యాడర్ గందరగోళ వాతావరణం లోకి వెళ్లిన పరిస్థితులు ఉన్నాయన్నారు. దీని వల్ల అటు నాయకులకు, పార్టీకి, తనకి ఎవరికీ ఉపయోగం లేదని, వీటన్నిటికీ తెరదించుతున్నట్లు చెప్తూ..వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఎంపీగా తన సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇన్నాళ్లు తన వెంట నడిచిన నాయకులకు, అందరికీ ధన్యవాదములు తెలిపారు. తన సీటు కోసం చొరవ చూపిన ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వంగా నిలుస్తోందని ఎంపీ కృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు.

## ఘనంగా విశేష అలంకరణ అర్చనలు



వినుకొండ,మేజర్‌న్యూస్
ఇందిరానగర్ లో వేచి ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీ అయోధ్య క్షేత్ర శ్రీ బాల రామచంద్రుని ప్రతిష్ట కార్యక్రమంలో పురస్కరించుకొని ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ అర్చనలు నిర్వహించారు. అందులో భాగంగా శ్రీరామ నామ సంకీర్తన ఏకహ భక్తిశ్రద్ధలతో మరియు హనుమాన్ చాలీసా పారాయణాలు చేస్తూ రామ నామమున ఆవరణలో నేలపై పూలతో మరియు దీపాలతో జైశ్రీరామ్ వాక్యాన్ని అలంకరించి పారాయణాలు చేశారు అనంతరం శ్రీరాములు వారితో ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు అని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసుల శ్రావణ్ కుమార్ తెలిపారు కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు కాలా రామకోటేశ్వరరావు శ్రీ వెంకటేశ్వర సేవాదల సభ్యులు సేవకులు పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొని పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## విద్యార్థినికి రూ.30 వేలు ఆర్థిక సాయం చేసిన యరపతినేని



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్
మండలంలోని పెద్ద అగ్రహారం గ్రామానికి చెందిన బచ్చనబోయిన చిన్న వెంకటస్వామి కుమార్తె బచ్చనబోయిన శ్రీలక్ష్మి గుంటూరు ఎన్నారై కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతుంది. వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేనందువల్ల ఇంటర్ మొదటి సంవత్సరం ఫీజును మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహృదయంతో ఆర్థిక సహాయం రూ.30 వేల రూపాయలు చెల్లించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థి శ్రీలక్ష్మి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుకు అయ్యే ఖర్చులను కూడా యరపతినేని శ్రీనివాసరావు ఈరోజు గుంటూరులోని వారి నివాసం నందు రూ.30,000/- రూపాయలను విద్యార్థి శ్రీలక్ష్మి తండ్రి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి తండ్రి చిన్న వెంకటస్వామి వారి గ్రామస్తులు యరపతినేని కి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుదాఘాతంతో ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న లైన్ మెన్ కు రమేష్ పరామర్శ



పెదకూరపాడు,మేజర్‌న్యూస్
విధి నిర్వహణలో విద్యుదాఘాతానికి గురై మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాశిపాడు లైన్ మెన్ తాళ్లూరి సంపత్ ను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెద్దకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్ మంగళవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు . తెలుగుదేశం పార్టీ అభిమాని అయిన సంపత్ తండ్రి తాళ్లూరి స్వామికి ధైర్యం చెప్పారు... వారి వెంట నరసరావుపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి గుడిపూడి చిన్నరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పడ్లమూడి కిషోర్ లు ఉన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



వినుకొండ మేజర్‌న్యూస్
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు వినుకొండలో నియోజకవర్గ తెలుగు యువత బొదేపుడి శంకర్ ఆధ్వర్యం లో మంగళవారం ఘనంగా నిర్వహించగా పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరయ్యారు. మొదట నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వినుకొండ మండలం విఠం రాజుపల్లి బదిరుల పాఠశాలలో విద్యార్థులకు లోకేష్ బాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి భోజన వసతి కల్పించి జీవి ఆంజనేయులు చేతుల మీదగా భోజనాన్ని వడ్డించారు. అనంతరం పట్ట ణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు ప్రజలకు చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. యువ గళం పాదయాత్రతో రాష్ట్రంలోని ప్రజల కష్టాలు తెలుసుకున్న నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనతో అన్ని వర్గాలకు జరిగిన తీవ్ర నష్టాన్ని ఎండగట్టి ప్రజల్లో చైతన్యం కల్పించిన నాయకుడు నారా లోకేష్ బాబుని ఆయన స్ఫూర్తితో యువత ముం దుకు వెళ్లి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరూ సమిష్టిగా పనిచేసే వినుకొండ నియోజకవర్గంలో టిడిపి జెండాను అత్యధిక మెజార్టీతో ఎగురవేద్దా మని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో.తెలుగు యువత నాయకులు లగడపాటి శ్రీనివా సరావు,నలబోలు శ్రీను,చింతా గంగయ్య, వీరగంధం ఆనంద్, యూత్ జాని , మేడా అశోక్, మేదరమెట్ల అనీల్. కాసి,నర్రా కిశోరే,ప్రశాంత్, నాగి,పి.వి.సురేష్ బాబు ,గడిపుడి విశ్వనాధం,దుళ్ళ నాగార్జున , విద్యార్థి నాయకులు ,ఐ.టిడిపి నాయకులు టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పిడుగురాళ్లలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలు గుదేశం పార్టీ గౌరవ జాతీయ ప్రధాన కార్య దర్శి యువ నాయకుడు నారా లోకేష్ బాబు జన్మది నం సందర్భంగా నియోజకవర్గ యువత అధ్యక్షులు నెకరికంటి శివ, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పాటి బండ్ల శ్రీహరి,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, జనసేన పట్టణ, మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి లోకేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.



### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి 41 వ జన్మదిన వేడుకలు

కారంపూడి మేజర్‌న్యూస్ కారంపూడి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ గారు రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగుతున్నారు అని అన్నారు.లోకేష్ గారి వెంట యువత పెద్ద ఎత్తున కదిలి టీడీపీ విజయానికి కృషి చేయాలి అని కోరారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలి అని కోరారు.జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర తో రాష్ట్ర రాజకీయాలలో పెను ప్రభంజనం సృష్టించిన నాయకుడు లోకేష్ అని అన్నారు.పాదయాత్ర తో వైసీపీ అరాచక పాలన అంతానికి పునాదులు వేసి టీడీపీ గెలుపుకు బాటలు పరిచిన నాయకుడు లోకేష్ అని అన్నారు.లోకేష్ గారి స్ఫూర్తి తో యువత కష్టపడి పనిచేసి టీడీపీ ,జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ



అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,మాజీ అధ్యక్షులు చప్పిడి రాము,పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ,మాజీ ఎంపీపీ నాగులు నాయక్,నాయకులు తండా మస్తాన్ జాని,మిరియాల వెంకటేశ్వర్లు,గోరంట్ల నాగేశ్వరరావు, తుపాకుల రత్తయ్య,కాల్వ పేరయ్య, నా గారపు రామకృష్ణ,బాలూ నాయక్, ఎస్ పీ అర్ కృష్ణ, నన్నేష,బాజీ, బొంకురి నాగేశ్వరరావు,బొమ్మిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి: ముప్పాళ్ళ నాగేశ్వరరావు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్
గ్రామీణ ప్రాంతాలలో సిపిఐ కార్యక ర్తలు, నాయకులు సైనికుల్లా పనిచే యాలని రాష్ట్ర సిపిఐ సహాయ కార్య దర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని75 తాళ్లూరు సిపిఐ ప్రసాద్ కార్యాలయం లోనియోజకవర్గ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కారం పూడి చెన్నకేశవరావు అధ్యక్ష వహిం చగా ముప్పాళ్ళ నాగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనా డు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నా యని విమర్శించారు. ముఖ్యంగా సిపిఐ కార్యకర్తలు ప్రజల సమస్యలు అధ్యాయం చేసి ప్రజా ప్రతినిధులకు అధికారులకు వారిదిగా



ఉండి పరి ష్కరించే దిశగా సిపిఐ కార్యకర్తలు పని చేయాలన్నారు. 3000 పెన్షన్ 6వేలు ఇవ్వాలని వృద్ధాప్య పెన్షన్ వచ్చేవారితో అప్లికేషన్ పెట్టించి అధి కారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలుగా ప్రజల వైపున మాట్లాడే వారిపై అక్రమ కేసులు పెట్టించి పోలీసు లను పావులుగా వాడుకుంటున్నారని మం డిపడ్డారు. పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బడుగు బలహీన వర్గాల వైపు పోరాటాలు నిర్వహి స్తుం దని ఆయన అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడు తున్నారని దుయ్య బట్టారు. 2024లో వైసీపీ కి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైం దని పోరాటా నికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రజానాట్య మండలి కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ పెదకూరపాడు నియోజ కవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు నాయకులు చిల్లపల్లి పానయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## నమ్ముకున్న వారికి అండగా ప్రత్తిపాటి ఫౌండేషన్

చిలకలూరిపేట,మేజర్‌న్యూస్
పట్టణ 12వ వార్డు నందు తూర్పు మాలపల్లి చెందిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జరుగుమల్లి చిన్నయ్య గుండె పోటు తో మరణించటం జరిగింది. వారి కుటుంబానికి మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వార 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపాటి ఆంటోనీ మాస్టర్ ,పిల్లి లెనిన్ ,గట్టుపల్లి మణికయ్యరావు ,కొప్పుల రాంబాబు, రాజేష్, కిరణ్, పాల్గొన్నారు.



# లోకేష్ నాయకత్వంలోనే నవ్యాంధ్రకు నవశకం: ప్రత్తిపాటి



## లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:
నవ్యాంధ్రప్రదేశ్ నవశకం స్వప్నం తెలుగుదేశం పార్టీ యువనేత నారాలోకేష్ నాయకత్వంలోనే సాకరం అవుతుందన్నారు మాజీమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దిగ్విజయంగా పూర్తి చేసిన యువగళం పాదయాత్ర అనుభవాలే తనను రాష్ట్రాభివృద్ధి లక్ష్యం వైపు బలమైన నాయకుడిగా నడిపించబోతున్నాయన్నారు. ఆయన. అనతికా లంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో ముందువరసలో నిలిచిన లోకేష్‌కు రాష్ట్రం ముందున్న సవాళ్లు అధిగమించడం కూడా పెద్దసవాల్ కాబోదన్నారు. తండ్రి నుంచి వారసత్వంగా అందుకున్న నాయకత్వ లక్షణాలు, యువనేతగా ఇంతకాలం దగ్గరగా గమనించిన ప్రజల కష్టనష్టాలు వారికేం కావాలో తెలుసుకునేలా చేశాయని తెలిపారు ప్రత్తిపాటి. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను చిలకలూరి పేటలో ఘనంగా నిర్వహించారు ఆయన. స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాటి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఐటీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ వైకాపా ఎన్ని రకాలుగా అవమాన పరిచినా, హేళనగా మాట్లాడినా, విమర్శించినా అన్నింటినీ భరించి కసి, పట్టుదలతో 226 రోజులు 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల హృదయాలను చూరగొన్నారని తెలిపారు. జగన్‌రెడ్డి తో అత్యంత సన్నిహితంతో మెలిగిన వారు కూడా ఆ పార్టీలో ఇమడలేమని చెప్పి బయటకు వస్తున్నారని అన్నారు. కర్నూలు ఎంపీ, బలహీనవర్గానికి చెందిన సంజయ్ ఐదేళ్లలో కేవలం రెండుసార్లే సీఎం జగన్‌ను కలిశానని చెప్పారని ఎంపీకే ఆ పరిస్థితి ఉంటే మిగిలిన వారి సంగతేంటి అని ప్రశ్నించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించాలనే ఉద్దేశం లేని ముఖ్యమంత్రి కాబట్టే అన్ని వర్గాల ప్రజలు తిరుగు బాటు చేస్తున్నారని చెప్పారు. అందుకుభిన్నంగా కష్టకాలంతో పార్టీని బలోపేతం చేసుకోవడంతో పాటు రాబోయే 40 ఏళ్లు తిరుగులేని నాయకుడిగా తెదేపాకి ఒక బలమైన నాయకత్వాన్ని అందించగల దనే నమ్మకాన్ని రాష్ట్ర ప్రజల్లో కలిగించిన ఘనత లోకేష్‌దే అన్నారు ప్రత్తిపాటి.

## భారత్ జోడో యాత్రపై బిజెపి దాడి అత్యంత హేయమైన చర్య

### పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి




పెదకూరపాడు మేజర్‌న్యూస్:
అస్సాంలో నిర్వహిస్తున్న భారత్ జూడో యాత్రపై బీజేపీ నాయకులు దాడి చేయడం అత్యంత హేయమైన చర్యని పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి పేర్కొన్నారు. అఖిలభారత కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ పిలుపుమేరకు పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గం అమరావతిలో అస్సాంలో భారత్ జో డో న్యాయ యాత్రపై బిజెపి గూండాల దాడికి నిరసనగా పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా గంటా గోపీ మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న యువతకు ఉద్యోగాలు ఇవ్వండి న్యాయం చేయండి అని నిలదీస్తూ మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నటువంటి రాహుల్‌గాంధీకి వస్తున్నటువంటి ఆదరణ చూసి ఓర్వలేక అస్సాం సీఎం హేమంత్ బిశ్వాస్ శర్మ కుట్రపూరితంగా వాహన శ్రేణిపై దాడి చేస్తూ అడుగడుగునా ఆటంకాలు కలిగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో పెదకూరపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పెర ఉదయ శంకర్ నియోజకవర్గ నాయకులు షేక్ సుభాని షేక్ జానీ షేక్ అబ్దుల్ రహీం శివాజీ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి: ప్రజా సంఘాలు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్
పట్టణంలోని ఎర్ర వాగు ప్రాంత రైతుల పోలములకు నీళ్లు రాకుండా ధోనిలను ధ్వంసం చేసిన మన్యం రఘురామిరెడ్డి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు ఎర్ర వాగు ప్రాంత రైతులు పిడిఎం, సిపిఐ, ఎం సిపిఐ తదితర ప్రజా సంఘాలను కలుపుకొని పిడుగురాళ్ల మండల ఇరిగేషన్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం డిపా ర్ట్మెంట్ అధికారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లా డుతూ ఎర్ర వాగు పరిసర ప్రాంతాలలో గత40 సంవ త్సరాలుగా పేద ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చెందిన వారు మాకు కలిగిన 50 సెంట్లు లోపు పొలములో సాగు చేస్తూ జీవనం కొనసాగి స్తున్నాము, అదే ప్రాంతంలో ఉంటున్న భూస్వామి మన్యం రఘురామి రెడ్డి తన స్వలాభం కోసం మా పొలములలో రోడ్డు వేయాలని ప్రారంభించగా, మాకు న్యాయం చేయా లని గత నాలుగు రోజుల క్రితం స్థానిక ఎమ్మార్వోకి తెలిపారు. దీనికిగాను కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ దుర్మార్గంగా పూర్వపు కాలము నుండి పారుతున్న నీళ్ల దోనెలు తొలగించి అడ్డువేసి నీళ్లు నిలిపివేయడంతో నీటి కొరతతో పంటలు ఎండిపోతు న్నాయి, కాబట్టి దీనికిగాను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించి, ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కె శ్రీనివాస రావు, సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణా నాయక్, ఎం సిపిఐ జిల్లా అధ్యక్షులు కృష్ణ, తెల్లపాటి గోపాలకృష్ణ, పాండురంగనాయక్, టి.శ్రీనివాసరావు, గుదే ప్రసా దరావు, పోలు అంకిరెడ్డి, లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు 'మాబు' రాజీనామా



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:
నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అత్యంత సన్నిహితులు, సత్తెనపల్లి పట్టణానికి చెందిన సయ్యద్ మాబు వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిం చారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేయడంతో.. ఆయనకు మద్దతుగా తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వైకాపా మైనార్టీ సెల్ అధ్యక్షులుగా, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా తాను పనిచేశానని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేసినట్లు చెప్పారు. తన భవిష్యత్తు త్వరలోనే ప్రకటిస్తానని, అయితే ఎంపీ కృష్ణదేవరాయలకు మద్దతుగా తాను ఎల్లప్పుడూ పనిచేస్తానని, ఆయన వెంటే నడుస్తానని తెలిపారు. వైకాపా పార్టీ పెట్టక ముందు నుంచి జగన్ ను అనుసరిస్తూ... పార్టీ విజయానికి సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎంతగానో పనిచేశానని గుర్తు చేశారు.

పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబటి రాంబాబు తమను పట్టించుకోకపోయినా ఎంపీ కృష్ణదేవరాయలను అనుసరిస్తూ పార్టీలో ఇప్పటివరకు కొనసాగడం జరిగిందని వివరించారు. ఎంపీ రాజీనామా ప్రకటన అనంతరం తాను కూడా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలలో కోడెల శివరాం



సత్తెనపల్లి మేజర్‌న్యూస్
సత్తెనపల్లి పట్టణం డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించిన నియోజకవర్గ నాయకులు డాక్టర్ కోడెల శివరాం ముందుగా కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ఇస్కాన్ టెంపుల్ వారి సహకారంతో డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యన్,టి,ఆర్, భవన్ వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌లో అన్నదానం చేశారు. కోడెల శివరాం వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## యుటిఎఫ్ పాకెట్ బుక్ ఆవిష్కరణ



దాచేపల్లి మేజర్‌న్యూస్ :
మండలంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు వివరములు ,ఫోన్ నెంబర్లు తో కూడిన యుటిఎఫ్ పాకెట్‌బుక్‌ని ప్రముఖ వైద్యులు రామినేని కృష్ణ ప్రసాద్ ఆవిష్కరించారు. మంగళవారం దాచేపల్లి నగర పంచాయతీలోని నారాయణపురం రోడ్ నందు గల కృష్ణా హాస్పిటల్స్ లో బుక్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా యూటీఫ్ నాయకులు మాట్లాడుతూ అడగ్గానే మాకు సహకరిం చిన డాక్టర్ కృష్ణ ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.నాగేస్వరరావు, మండల గౌరవ అధ్యక్షులు ఎన్ యేషయ్య,సహధ్యక్షులు నాగూల్ మీరా, సీనియర్ నాయకులు శాంతరావు,ఛాన్‌బాషా, మస్తాన్‌వలి,ఎన్‌వి రాంబాబు, వాసుదేవరావు, సాయిబాబా,సుధాకర్ రెడ్డి,కృష్ణప్రసాద్, వెంకటే శ్వరరావు, వేణుగోపాల్, రమేష్,మాణిక్యరావులు పాల్గొన్నారు.

## మార్మోగిన జై శ్రీరామ్ నామస్మరణలు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్
అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని చిలకలూరిపేట పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన శ్రీరామ్ నగర సంకీర్తన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి జరిగిన ఈ ర్యాలీ ఆద్యంతం జై శ్రీరామ్ నామ స్మరణలతో మార్మోగింది. పెద్ద ఎత్తున భక్తులు ఈ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారి ప్రతిమలను ఉంచి నగరోత్సవం జరుగగా భక్తులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ర్యాలీతో చిలకలూరిపేట పట్టణంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ర్యాలీలో పాల్గొన్న మల్లెల రాజేష్ నాయుడుకి భక్త బృందాల వారు ఘన స్వాగతం పలికారు గజమాలతో సత్కరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, వర్తక వాణిజ్య సంఘాలవారు, భక్తులు పాల్గొన్నారు.

## చంద్రన్న పెళ్లి కానుకను సమర్థంగా అమలు చేస్తాం: ప్రత్తిపాటి



కనపర్రు, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో తమ ప్రభుత్వం రాగానే గతంలో క్రైస్తవులకు అందించిన చంద్రన్న పెళ్లి కానుక పథకాన్ని పూర్తి పారదర్శకంగా, సమర్థంగా అమలు చేస్తామని అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ త్వరితగతిన ఆ ప్రయోజనం అందే సరళమైన విధానం తీసుకువస్తామని అన్నారు. నాదెండ్ల మండలం కనపర్రులోని చారిత్రక ఆర్‌సీఎం చర్చి వార్షిక మహోత్సవంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. పునీత, మరియజోసప్ప కల్యాణ నిశ్చితార్థంలో ఆయన పాల్గొన్నారు. తెదేపా నాయకులతో కలిసి చర్చిలో ప్రత్తిపాటి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రైస్తవులకు మేలు చేయాలని నిజమైన చిత్తశుద్ధితో పనిచేసిన పార్టీ తెలుగుదేశం, ఆ దిశగా మనసు పెట్టి పనిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమే అన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవించడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్నారు. క్రీస్తు బోధనలు ఆచరిస్తే ఈ ప్రపంచంలో ఈర్ష్య, అసూయ, ద్వేషం, స్వార్థం, ఇతరుల పట్ల అసహనం అనేవి ఉండనే ఉండవన్నారు ప్రత్తిపాటి. ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## కనపర్రులో వైభవంగా యేసేపు కళ్యాణ దేవాలయ మహోత్సవం



కనపర్రు,మేజర్‌న్యూస్

నాదెండ్ల మండలం కనపర్రు పంచాయితీలోని మరియ యేసేపు కళ్యాణ దేవాలయ మహోత్సవం పండుగ సందర్భంగా సోమవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రభను నిర్మించారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కనపర్రు గ్రామ ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ బొల్లెద్దు చిన్నా, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పచ్చవ సీతారామయ్య, గణపవరం సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, పంగులూరి వెంగళ రాయుడు, గాలి బుచ్చయ్య, కొచ్చెర్ల కిశోర్, అల్లడి రవికుమార్, గాయాల సుధీర్, పల్లెపోగు చంటి, గ్రామ పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎనెస్పీ, మునిసిపల్ అధికారులతో కలసి పరిశీలించిన మల్లెల

చిలకలూరిపేట,మేజర్‌న్యూస్

పట్టణ తాగునీటి చెరువులకు సాగర్ జలాలు చేరుతున్నాయి. చిలకలూరిపేట 10 ఆర్ మేజరు ద్వారా కోటప్పకొండ ఆఫ్ టేక్ ఛాంబర్ నుంచి నేరుగా పైపులైను ద్వారా కొత్త చెరువుకు, పాత చెరువు సమీపంలోని ఆఫ్ టేక్ ఛాంబర్ ద్వారా పాత చెరువుకు చేరుతున్న నీటిని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మంగళవారం ఎనెస్పీ, మునిసిపల్ అధికారులు, పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. రెండు రోజులు మాత్రమే నీటి విడుదల కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో ర్యాపిడ్ ఫిల్లింగ్ తోపాటు కాల్వపై కాపలా పెంచి తాగునీటి అవసరాలకు వదిలిన నీరు దుర్వినియోగం కాకుండా చూసి చెరువుల్లోకి సాగర్ జలాలు చేరేలా కృషి చేయాలని అధికారులకు రాజేష్‌నాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎనెస్పీ ఈఈ మల్లికార్జునరావు, డీఈ ఉమాశంకర్, ఏఈ బొంగు శ్రీనివాసరావు, మునిసిపల్ ఏఈ శ్రీనివాసరావు, ఎనెస్పీ వర్క్ ఇన్ స్పెక్టర్ లు నాగరాజు, మహ్మద్, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు విడదల హరనాథ్, సింగారెడ్డి కోటిరెడ్డి, పంగులూరి వెంగళరాయుడు, సాతులూరి రవి, వట్టెం శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పిఎస్ఆర్ కాలేజీలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల- కొండమోడులో కెయన్ ఆర్ విద్యా సంస్థలు పిఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహరావు మాట్లాడుతూ భారతీయ స్వాతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ అహింసావాదం ద్వారా స్వతంత్రం సిద్ధించదని, పోరాటపటిమ ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని నమ్మి, ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపించి ఆంగ్లే యుల దేశం నుంచి తరిమికొట్టాలని నినదించి యువతని ఎంతో మేలు



కొలిపారన్నారు. ఆయన జీవిత చరిత్ర ను చదివితే యువతకు స్ఫూర్తి ప్రదా త మార్గదర్శకుడు చెప్పే ప్రతి మాట చైతన్యపరిచే ఒక మార్గం లాంటిదన్నారు. డైరెక్టర్ బాడిశ మస్తాన్ రావు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా యువతరానిదే, యువత తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని వారిలో అనంతమైన శక్తి దాగి ఉందని, నేటి యువత భారతదేశ స్వాతంత్ర యోధుల చరిత్రలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యలు ఎస్ నరసింహారా వు, చిన్నబో యిన శ్రీనివాసరా వు, దీపంగి. సురేష్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మరణం లేని అమరుడు నేతాజి సుభాష్‌చంద్రబోస్: మల్లెల రాజేష్ నాయుడు

చిలకలూరిపేట ,మేజర్‌న్యూస్

మరణం లేని అమరుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ అని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం చిలకలూరిపేట పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్‌నాయుడు, పార్టీ నాయకులు నేతాజీ సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ నేతాజీ తన జీవితాన్నంతా దేశం కోసం అంకితం చేశారని కొనియాడారు. 'నాకు



రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను' అంటూ స్వాతంత్రం కొసం పోరాడిన భారతదేశ కీర్తి కిరీటం భారత్‌కు ఆయుధాలతో పోరాడటం తెలుసని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నతుడు నేతాజి అని చెప్పారు. సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. పార్టీ పట్టణ క్లస్టర్-1 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, యడ్లపాడు మండల అధ్యక్షులు ఘంటా శంకర్, సీనియర్ నాయకులు విడదల హరనాథ్, తాళ్ల అంజిరెడ్డి, సింగారెడ్డి కోటిరెడ్డి, నన్నెబోయిన శ్రీనివాసరావు, మైలా రాజేష్, బురదగుంట ప్రసన్న, కౌన్సిలర్‌లు యూసుఫ్ అలి, చెమిటిగంటి పార్వతిదేవి, మునిసి పల్ మాజీ వైస్‌చైర్మన్ అబ్దుల్లా, దరియావలి, తోట సీతయ్య, పందుల బుల్లబ్బాయి,బండెల శ్రీనివాసరావు, మైలా రాజేష్, గుంజి బాజి, సాపా సైదావలి, మోషే, కరిముల్లా, ఉస్మాన్, కటకంశెట్టి శ్రీనివాసరావు, బొంతా రమణయ్య, గాయాల సుధీర్, యాదాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేటలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు టీడీపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు భారి కేక్ కటింగ్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. రాబోయే సంవత్సరం లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే హోదాలో జరపడానికి ప్రజలందరూ సహకరించి అరవింద బాబును ఎమ్మెల్యేగా గెలిపించి తెలుగు దేశం ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. నారా లోకేష్ నాయకత్వ పటిమను చూసి వైసీపీ నేతలకు వెన్నులో ఓటమి భయం పుట్టిందని వైసీపీ అరాచకాల పై నారా లోకేష్ పోరాటంతో ప్రజలందరిలోనూ లోకేష్ ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. లోకేష్ బాబుకు ప్రజల్లో పెరుగుతున్న



ఆదరణ చూసి ఓటమి భయంతో వైసిపి నేతల ప్యాంట్లు తడిసిపోతున్నాయని ఓటమి భయంతో ధర్మ మీటర్లు కోలవడానికి సరిపోనంత జ్వరం వస్తుందని ఎద్దేవ చేశారు. తెలుగుదేశం పార్టీ గెలుపు రాష్ట్ర అభివృద్ధిని మలుపు తిప్పుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహంకాలి నీలంరాజు వైకాపాకి రాజీనామా

గురజాల, మేజర్‌న్యూస్



నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎంపీ పదవికి రాజీనామా చేసిన అనంతరం ఆయనకు మద్దతుగా ఆయన అనుచరుడుగా శ్రీకృష్ణదేవరాయలు అడుగుజాడల్లో నడవాలని మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మహంకాలి నీలంరాజ రాజీనామా చేశారు.

## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

గురజాల, మేజర్‌న్యూస్



గురజాల శ్రీ పాత పాటమ్మ వారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు వృద్ధులకు అనాథలకు యాచకు లకు స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా సిఐ బాలకృష్ణ పాల్గొని వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని స్మైల్ ఫౌండేషన్ వారు పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం ఉపాధ్యక్షులు బండి రవి ,షేక్ అజీస్, హనుమంతరావు పాల్గొన్నారు.

## అన్నార్తుల ఆకలి తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మల్లెల

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

అన్నార్తుల ఆకలి తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చిలకలూరి పేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో సుభానినగర్ వద్ద మల్లెల రాజేష్‌నాయుడు ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ ఎంతోమంది పేద, నిరుపేదలు, కార్మికులు, నిరాశ్రయులు, వృద్ధులు, వివిధ పనులమీద వచ్చినవారి ఆకలి తీరుస్తోంది. ప్రతిరోజు మధ్యాహ్నం ఏర్పాటు చేస్తున్న ఈ ఉచిత భోజన క్యాంటీన్‌లో వందలాదిమంది నాణ్యమైన భోజనాన్ని స్వీకరిస్తూ మల్లెలకి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మల్లి బాబు ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత మన్నెం శివ నాగ మల్లేశ్వరరావు (మల్లి బాబు ) ఆధ్వర్యంలో మంగళవారం లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కేక్ కట్ చేసి ,మహిళలకు చీరలు పంపిణి చేశారు. 100 మంది పేదలకు మల్లి బాబు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, నాయకులు ఆతుకూరి నాగేశ్వరరావు, డాక్టర్ వడ్డెంపూడి పవన్ కుమార్, రాఘవ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, నూర్ భాషా జానీ బాబు, గన్నమనేని శ్రీనివాసరావు, ఒక్కంటి అజయ్, పచ్చ సుధీర్, దివ్వెల శ్రీనివాసరావు, కంబాల వెంకటే శ్వరరావు, మందడి కాళీ ప్రసాద్, మక్కపా టి రవిచంద్ర, తెలుగు మహిళా నాయకురాలు ఎల్లినేడి లక్ష్మీ తులసి, తోట అంబిక, తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్ పోర్టల్ ప్రారంభం

నరసరావుపేట మేజర్‌న్యూస్

ఉపాధి శిక్షణశాఖ నూతనంగా రూపొందించిన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వెబ్ పోర్టల్ ను జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ శివ శంకర్ లోతేటి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకాశాల సమాచారం తెలియజేస్తూ, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ వెబ్‌పోర్టల్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అలాగే నిరుద్యోగ అభ్యర్థులకు ఆన్లైన్ సేవలు, ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్, అదనపు అర్హతలు నమోదును ఈ పోర్టల్ సులభతరం చేస్తుందన్నారు. జిల్లా ఉపాధి అధికారిణి యస్. పద్మ మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్ ఉద్యోగమేదైనా దానికి సంబంధించిన సమాచారం అధికారికంగా తెలుసుకుని, దరఖాస్తు చేసుకునేందుకు సులభంగా ఈ పోర్టల్ తీర్చదిద్దినట్లు చెప్పారు. Employmers.ap.gov.in వెబ్ సైట్ ను ఆధార్, ఫోన్ నంబర్, ద్వారా లాగిన్ అయి విద్యార్హతలు వివరాలను వెబ్ పోర్టల్ లో నమోదు చేయగానే మీ యొక్క ఫోన్ నెంబర్ కు సంక్షిప్త సందేశం వస్తుందని, అభ్యర్థుల వివరాలు జిల్లాస్థాయి అధికారికి చేరి, వారి ఆమోదంతో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్‌ను తెలియజేస్తారన్నారు. ఈ పోర్టల్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు అర్హతలునమోదు చేసుకోవచ్చన్నారు. గతంలో జిల్లాఉపాధి కార్యాలయంలో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్న అభ్యర్థులు పాత కార్డు నంబరుతో వివరాలను సరిచూసుకుని కొత్త ఎంప్లాయిమెంట్ కార్డును పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో నీలావతి దేవి జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి పల్నాడు జిల్లా, డా.ఎం గోపాల్ కృష్ణ ప్రిన్సిపాల్ కె ఆర్ జూనియర్ కాలేజీ నరసరావుపేట, జి.శ్రీనివాస్ డి ఈ ఎస్ ఓ పార్థసారథి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, పి.మాలతి దేవి స్టాటిస్టికల్ ఆఫీసర్, ఎం.రవీంద్ర నాయక్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ శాఖ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

నరసరావుపేట మేజర్ న్యూస్

పల్నాడు జిల్లాలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల లో భాగంగా కలెక్టరేట్లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్ మరియు డిస్ట్రిక్ట్ కలెక్టర్ లోతేటి శివశంకర్ యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదల నివారణకు పలు సూచనలు చేశారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖలైనటువంటి పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ మరియు ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. 2-వీలర్స్ నడిపేవారు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని సమావేశంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టీ.కె.పరందమరెడ్డి తెలుపగా ఫోన్ మాట్లాడుతు డ్రైవ్ చేసేవారి పట్ల కటినంగా వ్యవహరించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ దరించేల చూడాలని పోలీస్ మరియు రవాణా శాఖలను కలెక్టర్ ఆదేశించారు. రొంపిచర్ల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎన్ ఏ ఎం హై వే పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అవకాశాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరందామ రెడ్డి,ఆర్ & బి ఇ.ఇ రాజ నాయిక్, పంచాయతీ రాజ్ ఇ. ఇ సుబ్బారాయుడు, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసరావు, ఆర్టీఓ శేసిరెడ్డి, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు మరియు రోడ్ సేఫ్టీ శ దుర్గ పద్మజ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటి సేవలు మరువలేనివి

నరసరావుపేట మేజర్ న్యూస్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లాశాఖ ప్రెసిడెంట్ శివశంకర్ లోతేటి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ నందు జిల్లా రెడ్ క్రాస్ జూనియర్ అండ్ యూత్ సబ్ కమిటీ మెంబర్స్ కు సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ అనేది మానవతా సేవా దృక్పథంతో కూడిన సంస్థ అని ఆ సంస్థలో పనిచేసేవాళ్ళు కేవలం పెద్ద వల్లే కాకుండా స్కూల్ ఏజ్ నుండి కాలేజ్ ఎడ్యుకేషన్ నుండి జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ స్కూల్స్ మరియు కళాశాలలో ప్రారంభించి 9వ తరగతి నుంచి డిగ్రీ వరకు ఉన్న స్టూడెంట్స్ అందరిని అకాడమిక్ ఇయర్ సుమారు 50000 మందిని ఎన్రోల్మెంట్ చేయాలన్నారు. అనంతరం డిగ్రీ కాలేజెస్ కు ఇన్చార్జిగా డాక్టర్ సుధాకర్ ని, ఫార్మసీ కాలేజ్ ఇన్చార్జిగా జే. సురేష్‌కుమార్ కాలేజీ ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ కాలేజెస్ ఇన్చార్జిగా డాక్టర్ శ్రీనివాస్ని, పాఠశాలలకు ఇన్చార్జిగాయం . వెంకటరావు ని నియమించారు.

# నేడు వయో బాలికల దినోత్సవం

### బాలికల్లో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు కృషి :జిల్లా కలెక్టర్ శివశంకర్



నరసరావుపేట మేజర్‌న్యూస్:
పల్నాడు జిల్లాలో బాలికల్లో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి వెల్లడించారు. ఈనెల24వ తారీఖున వయో బాలికల దినోత్సవం (యుక్త వయసు) ప్రతి ఏటా లానే ఈ ఏడాది జరుపుకోవడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో కూడా గర్ల్స్, చైల్డ్ దినోత్సవం జరుపు కుంటున్నాం, రాష్ట్రంలో నేడు బాలికల్లో ఎక్కువగా ఎనీమియా తగ్గించు కునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, సి.ఎస్ జవహర్ రెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం జరగనుంది అన్నారు. ఈ క్రమంలోనే జిల్లా వ్యాప్తంగా కిశోర బాలికలలో ఎనీమియా శాతం తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, అంగన్ వాడీ, ఆశ వర్కర్లు ఈ పనిలో భాగస్వాములై పని చేస్తున్నారన్నారు. ఈ ఏడాది ఆగస్టులోనే బాలికల్లో రక్తహీనత శాతం తగ్గించేందుకు, సమయుతమైై పని చేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు.కిశోర బాలికల్లో రక్తహీనత శాతం గుర్తించే ఎక్కడ లేని విధంగా హిమోగ్లోబిన్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగిందని దాని ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించి రక్తహీనత శాతాన్ని గుర్తించడం జరుగుతుందని వాటి వివరాలు సంబంధిత కార్డులు నమోదు చేసి తెలియజేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించి ముఖ్యంగా బెల్లంతో చేసిన పదార్థాలు, ఖర్జూరం,రాగి జావా చిక్కిలు,పండ్లు వంటివి సకాలంలో అందించాలన్నారు. జిల్లాలో 67శాతం రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించడం జరిగిందని సుమారు 1,19,000 మందిని పరీక్షించడం జరిగిందన్నారు. రక్తహీనత శాతాన్ని నాలుగు గ్రేడ్లుగా విభజించి తదనుగుణంగా రక్తహీనత సాధారణ తగ్గించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. బంగారు తల్లి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనుల వల్ల 49.5 శాతానికి రక్తహీనత శాతం తగ్గిందని సుమారుగా 17.8శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. జిల్లాలో రక్తహీనత శాతాన్ని 9 శాతానికి తగ్గించడమే లక్ష్యమని వెల్లడించారు.ప్రభుత్వ స్కూళ్లు, ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలలు, ఇళ్లల్లో ఉండే ఆడపిల్లలను సైతం ఎనిమియా శాతం తగ్గించడం, తాము బాలికల్లో చదువుకు ఎలాగూ రికార్డ్ అవసరమో, బాలికల్లో రక్తహీనత శాతం గుర్తించడం కోసం, రికార్డును తయారుచేసి, "బంగారు తల్లి" పేరుతో వారి తల్లిదండ్రులకు పంపి, ఆ రికార్డు ప్రకారం నడుచుకునేలా వారిలో మార్పును తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ మార్పును ఇప్పటికే జిల్లాలో టీచర్లలో, బాలికల తల్లిదండ్రుల్లో, ప్రజల్లో చర్చకు వచ్చిందని, బాలికల్లో దీనిపై అవగాహన పెంచినట్లు, తల్లిదండ్రులకు ఆ కార్డులను ఇప్పించి తప్పనిసరి పరిస్థితుల్లో తల్లి సంతకం, ఫుడ్ లో మార్పును తీసుకురావాలని, తెలిపామన్నారు. బంగారు తల్లి రికార్డుల ప్రకారం, బాలికల్లో రక్తహీనత శాతం తగ్గించి, వారిలో రక్తం శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెబుతున్నట్లు తెలిపారుజిల్లాలో రక్తహీనత తగ్గించి, బాలికల్లో, యువతుల్లో రక్తం శాతాన్ని పెంచి, వారిలో జీవన మార్పు తెచ్చేందుకు, తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు అందుకోసమే, బంగారు తల్లి కార్డును రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెదకూరపాడులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



పెద్దకూరపాడు మేజర్ న్యూస్:
వైకాపా పాలనలో దగా పడ్డ ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడేందుకు యువ గళం పాదయాత్రతో అధికార పార్టీ నేతల్లో వణుకు పుట్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 41వ జన్మదిన సందర్భంగా 41కేజీల భారీ కేకును కోసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా అర్తి మల్ల రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేద్దాం అని సూచించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొమ్మలపాటి శ్రీధర్‌ను 25 వేల పైగా మెజార్టీతో గెలుపొందేలా ప్రతి తెలుగు తమ్ముడు అహర్నిశలు కృషి చేయాలని కోరారు.నారా లోకేష్ 41 వ జన్మదిన వేడుకల సందర్భంగా పెదకూరపాడు లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేద్దామని పార్టీ కార్యకర్తలు నాయకులతో కలసి ప్రతిన భూనారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు నాయుడు గెలిపించుకుని ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సాకారం చేసుకుందామని పిలుపునిచ్చారు. లోకేష్ జన్మదిన సందర్భంగా పార్టీ అభిమానులు కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లోకేష్ జన్మదినం పురస్కరించుకుని ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ లగడపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న భావన ఋషి స్వామి గుడికి 50,000 విరాళంగా అందజేశారు. కార్యక్రమం లో నేతలు బెల్లంకొండ రాంగోపాల్రావు, వడ్లమూడి అప్పారావు, మద్దినేని సత్యం, గుడిపూడి చిన్నరాజు, మద్దిరాల గంగాధర్, మోదుగుల చంద్రం, కోరంపల్లి నరేంద్ర, నెల్లూరి మల్లికార్జున్, గుంటుపల్లి కోటేశ్వర రావు, తెలుగు మహిళలు గంగినేని లీలావతి, ముంతాజ్, సరిపూడి కృష్ణ కుమారి, పాటిబండ్ల శివమ్మ, నూతక్కి ఈశ్వరి, బ్రహ్మేశ్వరి, బోడపాటి అరుణ, కొండ్రు పద్మలత, సుజాత, గుమ్మడి పుష్పలత తదితరులు ఉన్నారు.

**రెంటచింతలలో...**



మండల కేంద్రమైన రెంటచింతలలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడు కలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కేకును కట్ చేసి అన్న దాన కార్యక్రమం చేపట్టారు రెంటచింతల మండలంలోని పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీకి సేవలు అందించిన సీనియర్ నాయ కులను సన్మానించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండే శివయ్య మాట్లా డుతూ మా ప్రియతమ నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పార్టీకి ఎనలేని కృషిచేసి ఇప్పుడు కూడా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేయాలని తమ వయసును కూడా లెక్కచేయకుండా సీనియర్ నాయకులు ముందుకొచ్చి సాయి శక్తుల కృషి చేస్తున్నారని కష్టపడుతున్నారని వారి అడుగుజాడల్లోనే తాము కూడా నడుస్తామని వారి సేవలను గుర్తించి వారికి సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలుగు యువత ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానిస్తున్నామని కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో సీనియర్ల అడుగుజాడల్లో మండలంలో ఎన్నికల బరిలో దిగి కచ్చితంగా మండలంలో మెజార్టీ సాధిస్తామని అదేవిధంగా నియోజకవర్గం లో పూర్వవైభవాన్ని తెచ్చి ఇది తెలుగుదేశం పార్టీ కంచుకోట అని నిరూపించుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజును జరుపుకోవడం ఆనందంగా ఉందని నిరుపేదల పాలిట పెన్నిధి, దాతృత్వం పార్టీ తరపున కానీ వ్యక్తిగతంగా కానీ ఎవరు వెళ్లిన నేనున్నానంటూ చేయూతనందించే నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో రాష్ట్రంలో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి , మామిడి రవి, నారాయణపురం శ్రీనివాసరావు, సిద్దయ్య, షేక్ బుజ్జి, మారాసు శీను, మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అన్నగా పండుగ కానుక : బొల్లా



వినుకొండ మేజర్‌న్యూస్
నియోజకవర్గంలోని ఆడపడుచులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో మీ అన్నగా చిరు కానుక అందిస్తున్నామని శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తెలియజేశారు. జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని ప్రతి ఒక్క అక్కాచెల్లెమ్మలకు పండుగ కానుకను అందించటమే ప్రధాన ఉద్దేశమని శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. వినుకొండ రూరల్ మండలం చాట్రగడ్డపాడు గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడారు. ఈ పండుగ అందరూ ఎంతో సాంప్రదాయ పద్ధతిలో జరుకుంటారని, రైతులందరికీ ఈ పండుగ ప్రధానమైనదన్నారు. ఆ భగవంతుడి చల్లని దీవెనలు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముందుగా అందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.

## వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరికలు



బొల్లాపల్లి మేజర్ న్యూస్:
వైసీపీ అసమర్థ పాలనకు విసిగి వేసారి పోయిన బొల్లాపల్లి మండలం సీతారామపురం తండా గ్రామనికి చెందిన 40 సుగాలి కుటుంబాలు అధికార వైసీపీ పార్టీనీ వీడి నాగశ్రీను ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గాదె వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ జనసేన పార్టీని నమ్మి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. వైసీపీ అరాచక పాలనకు తట్టుకోలేని సామాన్యులు ఒక మంచి నిర్ణయంతో పార్టీలోకి రావటం చాలా ఆనందంగా ఉందన్నారు.సంక్షేమ పథకాల పేరుతో అభివృద్ధిని గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి సామాన్యులను అగాధంలోకి తీసుకెళ్ళాడు ఈ ముఖ్యమంత్రి, మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో చూడాలంటే రాబోయేఎన్నికల్లో జనసేన – తెలుగుదేశంపార్టీల ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేకును కత్తిరించి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోమెర దుర్గారావు, మాచర్ల మండల అధ్యక్షులు నేరేటి వీరస్వామి యాదవ్, పల్నాడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మున్నా రాంబాబు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాతులూరి కుమార్, మాచర్ల నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, పటాన్ బాబు ఖాన్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బంగారుతల్లి పథకం ఫేస్-2 ప్రారంభం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:
పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు ఆడపిల్ల పుట్టగానే గవర్నమెంట్ హాస్పిటల్ లో సెలబ్రేట్ చేసి కేక్‌కట్ చేసి ఫోటో ఫ్రేమ్ అందించారు. అంతేకాకుండా వారి ఇంటి వద్ద బంగారు తల్లి రాక అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్థానిక వార్డు ప్రెసిడెంట్, సర్పంచ్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం అందరితో కలిసి తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ దిగిన వెంటనే బంగారు తల్లి పథకాన్ని అమలుపరిచే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మంగళవారం సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన ఏటగిరి విజయలక్ష్మి, అనిల్‌కు మూడో సంతానంగా అమ్మాయి పుట్టింది. ప్రసవం అనంతరం హాస్పిటల్‌లో ఆడపిల్ల పుట్టినందుకు బంగారుతల్లి పథకం అమలుపరిచి కేక్ కట్ చేశారు. అనంతరం అమ్మాయి...ఇంటి వద్దకు రాగానే అక్కడున్న ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఆహ్వానించి కేక్ కట్ చేసి ఫోటో ఫ్రేమ్ అందించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ బంగారు తల్లి పథకాన్ని కలెక్టర్ లోతేటి శివశంకర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని, దానిలో సత్తెనపల్లిని ముఖ్యంగా ఎంచుకోవటం మేమంతా అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ... బంగారు తల్లి పథకంలో భాగంగా ఆడపిల్ల ఇంటి వద్దకు చేరగానే ఆమెను ఆప్యాయంగా ఆహ్వానిస్తూ అక్కడ ఉన్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దల సమక్షంలో ఫోటో ఫ్రేమ్ అందించడం జరుగుతుందన్నారు. ఆడపిల్లలు మగవారికి ఏ మాత్రం తీసిపోరు అని అన్ని రంగాల్లో మగవారి కంటే ఆడవారి ముందంజలో ఉన్నారని ఆడవారి ప్రాముఖ్యత పెరగటానికి ఈ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కలెక్టర్ లోకేష్ శివశంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ సుజాత, రెంటపాళ్ల ప్రెసిడెంట్ పెదమత్తయ్య, వార్డు ప్రెసిడెంట్ నాగేంద్రమ్మ, సారిక, ఏ ఎన్ ఎం కోటేశ్వరమ్మ, ఆశ వర్కర్ ఖాశింబి, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ చోధకుడు ఏసు పాల్గొన్నారు.

# చేసిన తప్పులే వైసిపికి శాపాలుగా మారాయి:జీవి ఆంజనేయులు



నరసరావుపేట మేజర్ న్యూస్
సీఎం జగన్ చేసిన తప్పులు, పాపాలే వైసీపీకి శాపాలుగా మారాయని పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు అన్నారు. మంగళవారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన టీడీపీ రా కదలిరా బహిరంగ సభలకు తండోపతండాలుగా ప్రజలు తరలి వస్తున్నారనీ, టీడీపీ సభలను చూసి సీఎం జగన్ వణికి పోతున్నారన్నారు. ఒక్క అవకాశం పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం మద్యంలో కొన్ని వేల కోట్ల దోపిడీకి పాల్పడిందన్నారు. సీఎం జగన్ ఈరోజు ప్రజల సమస్యలను పట్టించుకోలేదనీ, ఎస్సి, ఎస్టీలకు పేరుకే కార్పొరేషన్ పెట్టారు.. కానీ ఏ ఒక్క కార్పొరేషన్‌కి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. మీ అవినీతి సంపాదన తప్ప ఒక్క రోజైనా పేదల గురించి ఆలోచించలేదన్నారు. గోదావరి–పెన్నా ప్రాజెక్టు పూర్తి చేయకుండా పల్నాడు రైతులకు తీరని ద్రోహం చేశారనీ, పల్నాడు రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా అని అన్నారు. ఈ వైసీపీ రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుని కూడా పూర్తి చేయలేక పోయింద న్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే పోలవరం పూర్తి అవుతుందనీ అన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో ఏడు అసెంబ్లీ సీట్లు గెలవబోతున్నామన్నారు. నరసరావుపేట టీడీపీ ఇంచార్జి చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబు బహిరంగ సభకు కొన్ని లక్షల మంది వస్తున్నారనీ, వైసీపీ నేతల అవినీతి గురించి చంద్రబాబు పోరాటం చేస్తున్నారన్నారు. రాష్టానికి పట్టిన శని, దరిద్రం ఒక్క సీఎం జగన్, వైసీపీ నేతలే నని రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సీఎం జగన్ నాశనం చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందనీ, సీఎం జగన్మోహన్ రెడ్డి పూర్తిగా అహంబావంతో ఉన్నారన్నారు. గత ఇరవై ఏళ్ళుగా నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగర లేదనీ, ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ నరసరావుపేటలో గెలిచి చూపిస్తాం అన్నారు. టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన మాటను తప్పడంలో జగన్ మోహన్ రెడ్డి మొదటి స్థానంలో ఉన్నాడనీ, గెలవక ముందు మీకు నేనున్నాను అని అంగన్వాడీలకు మాట ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత వారిని పోలీసులతోటి ఈడ్చి పారేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.పోలవరం డ్యాం సరిగ్గా కట్టక ఈ రోజు కూల్చే పరిస్థితి ఏర్పడిందనీ అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తారని, టీడీపీ జనసేన ఉమ్మడి ప్రణాలికతో ముందుకు వెళతాం అన్నారు.
ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట సునీల్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత్త కోటిరెడ్డి, రఫీ, తిరుమల కొండ నరసింహారావు, మన్నాన్ షరీఫ్, గొట్టిపాటి జనార్దన్ రావు, కనుమూరి లక్ష్మీ, మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పాత జడ్డవారిపాలెంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

### బిజెపి మండల అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ



నూజెండ్ల మేజర్‌న్యూస్:మండలంలోని పాత జడ్డవారిపాలెం, ముక్కెళ్లపాడు గ్రామాలలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రచారి, బిజెపి మండల అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రథమస్థానంలో నిలపటమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యంమని, అదిశగా గత పదేళ్లుగా కృషి చేస్తున్నారని అన్నారు. జీరో బ్యాంకు ఖాతాలు, సుకన్య సమృద్ధి యోజన పథకలు, ప్రధానమంత్రి బీమాయోజనా, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్, పీఎం విశ్వకర్మ పథకం, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన, కిసాన్ క్రెడిట్ కార్డులు, ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక పథకాలు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల వద్దకు చేర్చేందుకే భారత సంకల్పయాత్ర ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అర్హత ఉండి లబ్ధిదారులు కాలేని వారికి వెంటనే పథకాలు మంజూరయ్యే విధంగా దేశవ్యాప్తంగా జరుగుతుందని వెల్లడించారు. సర్పంచులు ముత్తినేని సుజాత సుబ్బారావు, సింగంశెట్టి బాల వెంకట ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు లాలు, ప్రభాకర్,డాక్టర్ దీపిక మంజూష,ఏపీవో పులిపాటి వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజవరపు గజాబాబు,తుంగా అరుణ్ వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ప్రసాదరావు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్
జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గం అధికార ప్రతినిధిగా నక్షత్రపు ప్రసాదరావు నియమితులయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు నియామక పత్రంను ప్రసాదరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గం అధికార ప్రతినిధిగా తనకు అవకాశం కల్పించిన పార్టీ నాయకులు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రసాదరావుకు పార్టీ నాయకులు, మిత్రులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.